విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 05 జులై 2025 8 పేజీలు

నేడే ఏపీపీఎస్సీ పరీక్షలు

472 మంది అభ్యర్థులతో 1 పరీక్ష కేంద్రం ఏర్పాట్లు పూర్తి : జిల్లా రెవెన్యూ అధికారి నర్సింహులు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : నేడు తిరుపతి జిల్లాలో జరగనున్న ఏపీపీఎస్సీ, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ (సిపిటి) 2025 పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్లోని జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ నందు సంబంధిత అధికారులతో నిర్వహణపై సమీక్ష నిర్వహిం చిన డిఆర్ఓ మాట్లాడుతూ శనివారం నిర్వహించనున్న పరీక్షలు ఉ. 9.30 నుండి ఉ 10.30, మ. 1.00 నుండి మ. 2.00, మ.4.30 నుండి మ.5.30 (3 సెషన్స్) వరకు 1 సెంటర్ నందు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

2

తెల్లదొరలకు ఎదురు నిలిచిన మన్యం వీరుడు

అల్లూరి సీతారామరాజు

- వార్త 2లో

ఎర్ర మట్టి తవ్వకాలపై..

సిట్ విచారణ చేపట్టాలి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు విజ్ఞప్తి

విశాలాంధ్ర - కార్వేటినగరం : చిత్తూరు జిల్లా జీడి నెల్లూరు నియోజకవర్గం, పాలసముద్రం మండలంలో గత కొద్ది రోజులుగా అక్రమంగా కొండలు తవ్వి ఎర్రమట్టి ని పక్క రాష్ట్రం తమిళనాడు కు తరలిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించు కోకపోవడాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు,సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. పాలసముద్రం మండలంలోని సాయినగర్, ఎస్ఆర్ఆర్ కండ్రిగ,వనదుర్గాపురం తదితర గ్రామ పరిసరాల్లో కొండల్లో భారీ హిటాచీ యంత్రాలు ఉపయోగించి వందలాది టిప్పర్ల ద్వారా ఎర్రమట్టిని తరలిస్తున్న విషయం అన్నీ ప్రముఖ మీడియా ఛానళ్లు ప్రసారం చేశాయి. స్థానిక ఎమ్మెల్యే డా.వి.యం థామస్ కను సన్నల్లో అతని అనుచరులుగా చలామణి

2లో

నేడే ఏపీపీఎస్సీ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి) తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 1 సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందనీ 472 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షల కొరకు ఒక డిప్యూటీ తాసిల్దార్ లైజన్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరిక రాలు అనుమతి ఉండదని, పరిక్షా కేంద్రాల వద్ద మౌలిక వసతు లకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. చంద్రగిరి మండలం, శ్రీని వాస మంగాపురం రోడ్డు, సత్య ఎన్‌క్లేవ్ దగ్గర 1005, ఏఐఎం టెక్నాలజీస్, 7-2-14, పైలర్ రోడ్, నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ నుండి టిఎస్. రాజ్ గోపాల్, అసిస్టెంట్ సెక్రటరీ, కెఎస్ఎస్. అనిల్ కుమార్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సిట్ విచారణ చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి) అవుతున్న తమిళనాడుకు చెందిన శరవణ,తిరుపతికి చెందిన రాందేవ్,జీడి నెల్లూరుకు చెందిన హరీష్ యాదవ్,ఎమ్మెల్యే పిఏ చంద్ర ఈ నలుగురు ఆధ్వర్యంలో అక్రమ రవాణా జరిగిందని నియోజకవర్గంలో కోడై కూస్తోంది. ఇదే విషయం రాష్ట్రంలో ప్రముఖ టీవీ ఛానళ్ళు ఏబీఎన్,ఈటీవీ,ఎన్టీవీ,మహా న్యూస్,బిగ్ టీవీ, సాక్షి టివి,సీవీర్,జీ తెలుగు,మరికొన్నింటి లో సుమారు నాలుగు రోజులపాటు ప్రసారం అవుతున్న మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడం మర్మం ఏమిటని అధికారుల ను సూటిగా ప్రశ్నించారు. మట్టి తీయడానికి ఉపయోగించిన భారీ వాహనాలు హిటాచీ వాహనాలను చెరకు తోటలు,వంకల్లో దాచి పెట్టి ఉంచడాన్ని మేము పరిశీలనకు వెళ్ళినప్పుడు మండల తహసిల్దార్,స్థానిక ఎస్సై సిబ్బందికి ప్రత్యక్షంగా చూపించడం జరిగిందన్నారు.ఇదే అంశానికి సంబంధించి పాలసముద్రం తహసీల్దార్ అరుణకుమారి కూడా జిల్లా కలెక్టర్ గారు విచారణ కు ఆదేశించినట్లు చెప్పారు.అయితే ప్రభుత్వం కళ్ళు కప్పి ఈ అక్రమ రవాణాకు పాల్పడి,అధికార దుర్వినియోగం కు పాల్పడి వనరులు దోచుకున్న సంఘటనపై చిత్తూరు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ జోక్యం చేసుకొని సిట్ ఏర్పాటుచేసి విచారణ చేపట్టి ఎర్రమట్టిని తరలించి ప్రకృతి వనరుల దోపిడీకి పాల్పడి కోట్లది రూపాయల దండుకున్న వారిపై క్రిమినల్ కేసు కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ .రామానాయుడు సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

సిపిఐ మండలపార్టీ మహాసభ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు మండల సిపిఐ మహాసభ సోమవారం జరుగుతుంది అని సిపిఐ సీనియర్ నాయకులు, తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. ప్రతి ఒక్కరూ హాజరు కావాలనికోరారు. మండల సమస్యలు, గ్రామ సమస్యలపచ చర్చ జరుగుతుంది అన్నారు. సిపిఐ పార్టీ కార్యాచరణ , దశ మరియు దిశానిర్దేశం పై ప్రణాలికను రూపొందించి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమ నాయుడు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూ : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమనాయుడు అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పాతపాళ్యం, అంబోదరపల్లి పంచాయతీలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను టిడిపి నాయకులు అందించారు. సంక్షేమం అభివృద్ధి పై ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, టిడిపి నాయకులు హరీష్ యాదవ్, వెంకటేష్‌నాయుడు, కోదండ రెడ్డి,బాబునాయుడు, జ్యోతిరెడ్డి , సుధాకర్ నాయుడు, రాంబాబు రెడ్డి, ప్రసాద్ నాయుడు, లోకేష్ నాయుడు, శాంతకుమార్, జీవరత్నం, జ్యోతి యాదవ్, రవి, గోపి, పాల్గొన్నారు.

600 బస్తాలు రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నుంచి నాయుడుపేట వయా మల్లం జంక్షన్ కూడలి చైన్నై జాతీయ రహదారి సమీపంలో నెల్లూరుకు అక్రమంగా తరలిస్తున్న 600 బస్తాల రేషన్ బియ్యాన్ని నాయుడుపేట పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం మేరకు వారికి అందిన రహస్య సమాచారం మేరకు నాయుడుపేట పోలీసులు తనిఖీలు నిర్వహించగా రూ. 8లక్షల విలువ చేసే బియ్యంతో పాటు లారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీకాళహస్తి సమీపంలో బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పోలీసులు మాట్లాడుతూ ఎవరైనా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

తెల్లదొరలకు ఎదురు నిలిచిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: గిరిజనుల అభివృద్ధికి మన్యం అల్లూరి సీతారామరాజు చేసిన కృషి మారువలేనిదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని పాత గ్రీవెన్స్ హాల్ నందు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడల్, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1897 జూలై4న సూర్యనారాయణమ్మ, వెంకటరా మరాజు దంపతులకు జన్మించిన అల్లూరి సీతారామరాజు చిన్ననాటి నుంచే దైవభక్తి, దానగుణం, నాయకత్వ లక్షణాలతో విలక్షణమైన వ్యక్తిత్వాన్ని కలిగిఉన్నారన్నారు. నిత్యం ధ్యానం, పూజలతో జీవనశైలి కొనసాగించిన ఆయన, స్వాతంత్ర్య సమరయోధుడిగా అవతరించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఓ శ్రీనివాస రావు, జిల్లా బి సి సంక్షేమ అధికారి రాబబాణీ బాష, ఏ ఓ వాసుదేవన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ పోలీస్ క్రీడల్లో..

టీటీడీ సెక్యూరిటీ,విజిలెన్స్ అధికారుల అద్భుత విజయం

- విజేతలను అభినందించిన టీటీడీ చైర్మన్, ఈవో అదనపు ఈ ఓ

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : అమెరికాలోని బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన ప్రపంచ పోలీస్ మరియు ఫైర్ గేమ్స్ - 2025 పోటీల్లో టీటీడీ సెక్యూరిటవిజిలెన్స్ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు అరుదైన క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ అద్భుత విజయాలు సాధించి జాతీయ మువ్వెన్నల పతాకాన్ని రెపరెపలాడించారు. 45 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో టీటీడీ విజీవో ఎ.సురేంద్ర స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, 55 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో వీజీవో ఎన్టీవీ రామ్ కుమార్ కాంస్య పతకాన్ని సాధించారు.ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, టీటీడీ ఈవో జె.శ్యామలరావు విజేతలను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల పోలీస్, ఫైర్ విభాగాల నుంచి 9,000 మంది అథ్లెట్లు పాల్గొన్న ఈ ద్వైవార్షిక పోటీల్లో టీటీడీ అధికారుల విజయాలు దేశానికే గర్వకారణమని, టీటీడీకి ఇది ఒక గొప్ప గౌరవంగా నిలిచిందని కొనియాడారు. అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో వీ.వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణలు కూడా విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జాతీయ స్థాయి విజయం టీటీడీ సెక్యూరిటీ, విజిలెన్స్ విభాగం లోని అధికారుల నైపుణ్యాన్ని, నిబద్ధతను చాటిందని, ప్రపంచవ్యాప్తంగా టీటీడీ ప్రతిష్టను మరింత పెంచేలా ఈ విజయం తోడ్పడిందని పేర్కొన్నారు.

ఆగమోక్తంగా అర్జున తపస్సు

భక్తజనసంద్రం ధర్మరాజస్వామి ఆలయం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా చెన్నై రోడ్డులో వెలసి ద్రౌపతీ సమేత ధర్మరాజులస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం అర్జునతపస్సు ఆగమోక్తంగా జరిగింది. అర్జునుడు తపస్సు చేసి శివుని తో పోరాడి తరువాత తప్పు తెలుసుకుని పాశపతాస్త్రాన్ని పొందే ఘట్టం మహాభారత ఘట్టంతో ఉంది. ఈ నేపథ్యంలో అర్జున వేషధారి ఆలయం ఎదుట ఏరాపటు చేసిన తపస్మాన్ వద్ద పద్యాలు ఆలపిస్తూ ఎక్కాడు. భక్తులు పోటెత్తారు. అర్జున వేషధారి మంత్రించిన నిమ్మకాయలను తపస్మాన్ చెట్టుపై నుంచి వెదజల్లాడు. దీంతో భక్తులు ఆ నిమ్మకాయల కోసం పోటీపడ్డారు. ఈ నిమ్మకాయల నుతింటే సంతానం లేనివారికి సంతానం కలుగుతుందనే నమ్మకం భక్తుల్లో ఉంది. అంతే కాకుండా కోరిన కోర్కెలు తీరుతాయనే నమ్మకం. భక్తులు బారులు తీరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సతీమణి రిషితారెడ్డి, ఆలయ అధికారులు,పలుశాఖలఅధికారులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి మా కూటమి ప్రభుత్వం అజెండా: ఎమ్మెల్యే బొజ్జల

- తుడా నిధులతో ప్రతిపల్లెకు సిసి రోడ్లు: తుడా చైర్మన్

విశాలాంధ్ర-రేణిగుంట: తమది చేతల ప్రభుత్వమే కానీ కోతల ప్రభుత్వం కాదని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయితీలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డిలు కలసి పర్యటించారు. ముందుగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాలింతలకు శ్రీమంతం నిర్వహించి వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందజేశారు. కొంతమంది పిల్లలకు అన్నప్రాసన మరి కొంతమంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క వెంకటాపురం పంచాయతీలోనే ఏడాది పాలనలో దాదాపు మూడు కోట్లు ఖర్చు చేసామన్నారు. గత ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఒకసారి కూడా గ్రామాల్లో పర్యటించలేదని ప్రజల బాగోగులు చూడలేదని విమర్శించారు. నియోజకవర్గంలో పూర్తిగా రౌడీయిజాన్ని, రూపుమాపమని గంజాయి సరఫరాకు ఎక్కడకక్కడ అడ్డుకట్ట వేస్తున్నామని తెలియజేశారు.తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే బొజ్జల సుధీర్ రెడ్డి లాంటి ఎమ్మెల్యే దొరకడం శ్రీకాళహస్తి ప్రజల అదృష్టమన్నారు. తుడా నిధులతో ప్రతి గ్రామానికి అనుసంధానిస్తూ సిసి రోడ్లు వేయడానికి ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్ ఐసి ఉద్యోగుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - పుత్తూరు : అఖిల భారత ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం 75వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పుత్తూరు ఎల్ ఐ సి కార్యాలయంలో స్విమ్స్ రక్త నిధి కేంద్రం ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం నిర్వహిం చారు. ఈ శిభిరంల సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల,కే ఎంఆర్ కాలేజ్, శ్రీ సాయి కాలేజీఅధ్యాపకులు, విద్యార్థులు రక్త దానం చేశారు. ఈ శిభిరంలో 117 యూనిట్లు రక్తం సేకరించ్చారు. దీంతో జోనల్ స్థాయి లో అగ్రస్థానంలో నిలిచింది..ఈ సంద ర్భంగా ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎల్ ఐసి ఉద్యోగులు ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. అందులో భాగంగా పలు సేవా కార్యక్రమాలను ఎల్‌ఐసి ఉద్యో గులు నిర్వహిస్తున్నామని చెప్పారు. అదేవి ధంగా ఈనెల 4 వ తేదీ ఎల్‌ఐసి కార్యాల యంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ. కార్యక్రమంలోస్విమ్స్ బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి డాక్టర్ శ్రీధర్, ఎల్ ఐ సి ఉద్యోగి వెంకట ముని,సిద్దార్థ కాలేజీ లెక్చరెర్లు సురేష్, ఎం ఆర్ కాలేజీ అధ్యాపకులు అరవింద్, ఎల్‌ఐసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దస్తగిరి ,సెక్రటరీ లక్ష్మణ్ కుమార్, ఇతర యూనియన్ నాయకులు, ఏజెంట్ మిత్రలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర – తడ : కూటమి ప్రభుత్వం సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తుందని సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా తడ మండలంలోని కారూరు, పూడి ,తడ పంచాయతీలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం ఎంఎల్ఏ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ, సమస్యలు వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇస్తూ కారూరు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ మన రాజ్యాంగాన్ని నూటికి నూరు శాతం అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చిన్నా భిన్నంగా ఉన్నా దాన్ని గాడిలో పెట్టేందుకు, ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తన శక్తి యుక్తులను ధారబోస్తున్నారన్నారు. ఎన్నికల హామీల అమలుతో పాటు అన్న క్యాంటీన్లు, దీపం పథకం ప్రారంభించామని, రూ. 3 వేలు ఉన్న పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రూ.1000 పెంచితే మా ప్రభుత్వం ఒకేసారి రూ.1000 పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఒడి పేరుతో 45 లక్షల మంది విద్యార్థులకు రూ. 5 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు పదివేల కోట్లు ఖర్చు చేయడం జరిగిం దని తెలిపారు. రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమం చేస్తున్నామని దాంతోపాటు అభి.వృద్ధి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర`మంలో ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున కూటమి నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా రేణిగుంట గ్రామసభ

- గ్రామసభలో పాల్గొనని ప్రజలు

- గ్రామసభలో జామ్ జామ్ హోటల్‌పై రసాభాస

విశాలాంధ్ర-రేణిగుంట: మండల కేంద్రమైన రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నగేశం అధ్యక్షతన శుక్రవారం జరిగిన గ్రామసభలో ప్రజలు లేక తూ తూ మంత్రంగా గ్రామసభ జరగడం ఆశ్చ ర్యానికి గురిచేసింది .కేవలం సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది మాత్రమే పాల్గొన్నారు. గ్రామ సభలో ఎటువంటి న్యాయం జరగదని ప్రజలే స్వచ్ఛందంగా సభకు హాజరు కాలేదు. ఎన్ని గ్రామసభలలో రోడ్లు, డ్రైనేజీ సమస్య గురించి చెప్పిన దాని గురించి పట్టించుకునే వారే కరువయ్యారు అన్నారు. జామ్ జామ్ హోటల్ను గత నెలలో పంచాయతీ అధికారుల సమక్షంలోనే లాక్ చేస్తే మూడు రోజుల్లోనే దానిని మళ్లీ తెరిపించడంపై అడిగిన ప్రశ్నకు అధికారులు నీళ్లు నమిలారు. అలాగే రేణిగుంట లో జరిగిన వేలం పాటలో పాడిన గుత్తేదారులు అధిక ధరలు వసూలు చేస్తున్నారని, సరైన పట్టిక బోర్డులు పెట్టడంలో పంచాయతీ అధికారులు విఫలమయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో తులసి రాజన్, ఓ వెంకటరమణ, రావణన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

'సుపరిపాలనకు ఏడాది' ఇంటింటా తెలుగుదేశం

విశాలాంధ్ర – పుంగనూరు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి కావడంతో రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనను ఇంటింటా తెలియజేయాలని సూచించడంతో పట్టణంలోని టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష శుక్రవారం రోజున పట్టణ పరిధిలోని 38 39 బూత్ పరిధిలో సుపరిపాలనల్లో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటా నిర్వహిం చడం జరిగింది. ఆయన ఇంటింటా తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. అలాగే ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించి దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ సుహేల్ భాష మాట్లాడుతూ ఏడాదిలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలనుప్రభుత్వం ప్రజలకు అందించడం జరిగిందన్నారు అందులో భాగంగా మేము చేసిన పాలనను ప్రజలకు వివరించడం కొరకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కటిగా అమలు చేస్తూ ప్రజాభిమానాన్ని మాకూటమి ప్రభుత్వం పొందిందన్నారు రాబోయే రోజుల్లో మరెన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలుకు అందిస్తామని ఇంటింటా తెలియజేస్తున్నామన్నారు.

కార్మికుల పట్ల బిజెపి ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించండి

- 9వ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : నియోజకవర్గ ఏఐటియుసి ముఖ్యుల సమావేశంలో జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ పిలుపుఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. నాలుగు లేబర్ కోడ్ల రద్దుతోపాటు రూ.26,000/- కనీస వేతనం, 8 గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆశ, అంగన్వాడి తదితర స్కీం వర్కర్ల రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరికొన్ని డిమాండ్ల సాధనకోసం ఈ సమ్మెకు పిలుపు ఇవ్వబడిందని వారు తెలియజేసారు. వందలాది రైతు సంఘాలకు నాయకత్వం వహిస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా కూడా ఈ కార్యాచరణలో పాల్గొనాలని నిర్ణయించటమేగాక, అదేరోజున గ్రామీణ బంద్ కు పిలుపునివ్వటం జరిగింది. ఇది కార్మిక, కర్షక ఐక్యత వెల్లివిరిసే మహోజ్వల ఘట్టమని వారు అభిప్రాయపడ్డారు. మోడీ అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా, పేదరికం , అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయి. 10 సంవత్సరాలలో పేదరికం 17% పెరిగింది. కార్మికుల వేతనాలు 2017–18 స్థాయి కంటే పడిపోయాయి. మరొకవైపు, కార్పొరేట్ కుటుంబాల ఆస్తులు, సంపద ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్నాయని,మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ ఏజెండాను మరింత నిర్దాక్షిణ్యంగా అమలు జరుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విరమించు కోకపోతే ఇప్పుడు జరిగిన 28 సార్వత్రిక సమ్మెల్లో ఒకవైపు రేపు జరగబోయే 29వ సార్వత్రిక సమ్మె ఉధృతుని ప్రభుత్వాలు చవి చూడక తప్పదని హెచ్చరించారు తక్షణమే నాలుగు లేబర్ కోట్లను విరమించుకుని కార్మిక చట్టాలను కొనసాగించాలని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని నేడు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య నాగేంద్రబాబు గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు భవన నిర్మాణ కార్మికుల సంఘం నియోజకవర్గ కార్యదర్శి వెంకట కృష్ణయ్య నాయకులు బాలు, సూర్య, చంచమ్మ ,లక్ష్మమ్మ, దశయ్య, రమేష్, శరత్, రామచంద్రయ్య, బాబు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

'బీసీ హాస్టళ్లలో విద్యార్థుల ఆకలి కేకలు'
గోడపత్రికను ఆవిష్కరించిన బోడే రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: బీసీ హాస్టల్ లలో విద్యార్థుల ఆకలి కేకలతో గోడపత్రి కను ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామ చంద్ర యాదవ్ చేతుల మీదుగా స్థానిక పుంగనూరులో ఆయన నివాసంలో ఆవిష్కరిం చడం జరిగింది. ఈ సందర్భంగా బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం చేస్తున్న పోరాటానికి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది. అదేవిధంగా బీసీ హాస్టల్ విద్యార్థుల కు తక్షణమే మెస్ చార్జీలు రోజుకు 150 రూపాయలు ,కాస్మొటిక్ చార్జీలు నెలకు 500 రూపాయల ,కు పెంచి బీసీ విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని,బీసీ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీ చేయాలని,బీసీ హాస్టల్స్ కు శాశ్వత భవనాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అదేవిధంగా రాష్ట్రంలో గత పది రోజుల నుండి పలు జిల్లాలలో బీసీ హాస్టల్స్ లో ఫుడ్ పాయిజన్ జరగడం వల్ల బీసీ విద్యార్థులు, విద్యార్థినిలు తీవ్ర అస్వస్థకు గురి కావడం జరిగింది .సాక్షాత్తు రాష్ట్ర హోం మంత్రివర్యులు వసతి గృహంలో భోజనం చేసే సమయంలో బొద్దింక రావడం చూస్తే రాష్ట్రంలో బీసీ హాస్టల్స్ పరిస్థితి ఏ విధంగా ఉన్నాయో ప్రభుత్వం పరిశీలించాల న్నారు, సాక్షాత్తు బిసి మంత్రివర్యులు అయినటు వంటి సవిత గారి నియోజకవర్గం లో కస్తూర్బా బాలికల వసతిగృహంలో ఆహారం కలుషితమై విద్యార్థినులు అస్వస్థకు గురి కావడం చూస్తూ ఉంటే సంక్షేమ హాస్టల్స్ పరిస్థితి ఏ విధంగా ఏ విధంగా దిగజారి పోయాయో రాష్ట్ర ప్రతి ప్రజలందరూ గమనిం చాలన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఈ న్యాయ మైన బీసీ హాస్టల్స్ విద్యార్థుల డిమాండ్లు పరిష్కరించకపోతే ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘంతో పాటు బీసీవై పార్టీ కూడా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు, ధర్నాలకు, పోరాటాలకు శ్రీకారం చుడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు , చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఓ వెంకట్ యాదవ్, తిరుపతి బీసీ నాయకులు పవన్ కుమార్ మరియు ఇతర విద్యార్థి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వంగవీటి మోహన రంగా చిరస్మరణీయులు

విశాలాంధ్ర – చంద్రగిరి: స్వర్గీయ వంగవీటి మోహన రంగా చిరస్మరణీయులని రంగా మిత్ర మండలి నాయకులు కొనియాడారు. రంగా 78వ జయంతి సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గంలో రాధా రంగా మిత్రమండలి ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాల అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి కన్వీనర్ గోపి రాయల్, బెల్లంకొండ రమేష్ రాయల్, రాజా రాయల్, చెరుకుల నీలాద్రి, స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ జయంతిని చంద్రగిరి లో శు క్రవారం అట్టహాసంగా జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఓ జిల్లాకు మోహన్ రంగ పేరును పెట్టాలని డిమాండ్ చేశారు. బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి రంగా అభిమానులు విజయవంతంగా జరపారు. ఈ కార్యక్రమంలో డి.వెంకటేశ్వర్లు, నాగరాజు, దశరథ, చక్రాల చిన్ని, శ్రీనివాస మంగాపురం యూత్ పాల్గొన్నారు.

మంచి విద్య – మంచి ఆహారం అందించాలి

- విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలి. విద్యార్థులు బాగా చదువుకోవడానికి, ఆరోగ్యంగా ఉండటానికి ఇది చాలా ముఖ్యం. కూటమి ప్రభుత్వం ఈ దిశగా కృషి చేస్తున్నదని మండల విద్యాశాఖ అధికారులు అన్నారు. మండలంలోని నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి ఆర్ ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం మొదటి మండల విద్యాశాఖ అధికారి కె రవీంద్రనాథ్, రెండోవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం లు పరిశీలించారు. ఈ సందర్భంగా కె రవీంద్రనాథ్ మాట్లాడుతూవిద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించడం చాలా ముఖ్యం. విద్యార్థులు బాగా చదువుకోవడానికి, ఆరోగ్యంగా ఉండటానికి ఇది చాలా అవసరం.విద్యార్థులకు నాణ్యమైన విద్య మంచి బోధన, మంచి వనరులు, మంచి వాతావరణం ఏర్పాటు చేయాలన్నారు. రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం విద్యార్థుల నైపుణ్యతను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ద్వారా మారిన విద్య ప్రమాణాలను కచ్చితంగా ప్రకటించాలని సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సకాలంలో హాజరు కావాలని తెలిపారు. రుచికరమైన భోజనం అంటే విద్యార్థులకు పోషకాహారం అందించడం. ఇది వారి ఆరోగ్యానికి, చదువుకు కూడా చాలా అవసరం.ప్రభుత్వం కూడా ఈ దిశగా కృషి చేయాలి. విద్యార్థులకు నాణ్యమైన విద్య, రుచికరమైన భోజనం అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేకత పరిశీలించి ప్రాథమిక దశలంచే మంచి ఉద్దేశం కోసం కృషి చేయాలి. భోజనశాలలు, వంట శాలలను శుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. లవిద్యార్థులకు మంచి విద్య, మంచి ఆహారం అందించడం మనందరి బాధ్యత. విద్యాశాఖ అధికారులు హెచ్చరించారు.

గత ప్రభుత్వం మామిడి రైతులకు రాయితీ ఇచ్చిందా?

రెచ్చగొట్టేందుకే పైకాపా పర్యటనలు: ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర-చిత్తూరు: వైకాపా ప్రభుత్వం మామిడి రైతులకు ఎప్పుడైనా రాయితీ ఇచ్చిందా అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రశ్నించారు. శుక్రవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మామిడి రైతులపై దొంగ ప్రేమతో వైకాపా అధినేత చిత్తూరు పర్యటనకు వస్తున్నారని.. అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోని వైకాపా ప్రభుత్వం, నాయకులు ప్రస్తుతం మామిడి రైతులపై రాజకీయం చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే విమర్శించారు. జిల్లాలో ఏటా 2.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పత్తి జరుగుతుందని. కానీ ఈ సంవత్సరం ఏకంగా 6.5 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరగడం, ఇదే సమయంలో పశ్చిమ ఆసియాలో నెల కన్నా యుద్ధ పరిస్థితుల కారణంగా పల్ప్ ఎగుమతులపై గణనీయ ప్రభావం చూపిందన్నారు. ఈ పరిస్థితుల్లో మామిడి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో. ఫ్యాక్టరీలో కిలో రూ.8 కచ్చితంగా ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం రూ.4 రాయితీగా ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు రాయితీ ఇవ్వలేదని, కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రమే రైతుల కోసం రాయితీ ప్రకటించారన్నారు. మామిడి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో ఎమ్మెల్యేలు, కలెక్టర్ కలిసి పలు దఫాలుగా ఫ్యాక్టరీ యజమానులతో చర్చించడం జరిగిందని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.8 కచ్చితంగా అమలు చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. కానీ జిల్లాలో అధిక భాగం జ్యూస్ ఫ్యాక్టరీలను వైకాపా నాయకులు తమ గుప్పెట్లో పెట్టుకుని కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వైకాపా నాయకులు సిండికేట్ గా ఏర్పడి రాంపుల్లో తక్కువ ధరకే మామిడి కొనుగోలు చేస్తున్నారని, నిందలు మాత్రం కూటమి ప్రభుత్వంపై వేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులను పరామర్శించే పేరుతో ఇప్పటికే రెండు చోట్ల నానా హంగామా చేశారని. తాజాగా చిత్తూరులో మామిడి రైతులను పరామర్శించే నెపంతో వైకాపా రాజకీయ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. పక్కనున్న కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రైతులు ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన రూ.4 రాయితీపై సంతోషం వ్యక్తం చేస్తున్నారని.. కానీ రాష్ట్రంలోని వైకాపా వారు మాత్రం రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మామిడి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో ఇటీవల కుప్పం పర్యటనలోనూ ముఖ్యమంత్రి మామిడి రైతులు, అధికారులు, పల్ప్ ఫ్యాక్టరీల ప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరను కచ్చితంగా అమలు చేయాలని, ఇదే సమయంలో పల్ప్ పై ఫ్యాక్టరీ యజమానులు కోరిన విధంగా జిఏస్టీ తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామన్నారు. మామిడి రైతులకు ప్రత్యేక గిట్టుబాటు ధర లభించేలా శాశ్వత పరిష్కారం కోసం ఆలోచిస్తున్నారని చెప్పారు. విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గూడూరు: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కోరారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1/19 సర్కులను అమలు చేయాలన్నారు. ప్రమోషన్‌లు ఇవ్వాలన్నారు. మహిళలకు అవసమైనప్పుడు సెలవులు ఇవ్వాలన్నారు. ఆర్టీసీ లో ఖాళీ లను వెంటనే భర్తీ చేయాలన్నారు. పాత పద్ధతిలోనే వైద్య సదుపాయాన్ని కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం డిపో అధ్యక్షులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోగులు పట్ల నిర్లక్ష్యం వహించరాదు

డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర రావు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ విజయవాడ వైటల్ స్టాటస్టిక్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర రావు, శ్రీ కాళహస్తి డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ మృదులవాణి తిరుపతి జిల్లా స్టాటిస్టికల్ అధికారి నాగేంద్ర కుమార్‌లు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించారు. లేబరేటరీ లో సౌకర్యాలు రిజిస్టర్స్ ను పరిశీలించడం జరిగినది. ఫార్మసీ విభాగంలో మందులు దానికి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం వారు ప్రాథమిక ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదు. వైద్యులు మరియు వైద్య సిబ్బంది రోగుల పట్ల శ్రద్ధ వహించాలి మరియు వారికి సరైన వైద్య సహాయం అందించాలి. నిర్లక్ష్యం చేస్తే, అది రోగుల ఆరోగ్యానికి హాని కలిగించడమే కాకుండా, వారి ప్రాణాలకే ప్రమాదం కలిగించవచ్చునని హెచ్చరించారు. ప్రతి దినం రోగులకు ఏర్పాటు చేసిన రిజిస్టర్లు రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలన్నారు. ఆరోగ్యకేంద్రంలో కాన్పులు సంఖ్య పెంచాలన్నారు ఓ.పి.కి వచ్చిన రోగులు పట్ల మాట్లాడే తీరులో రోగులను ఆకర్షించాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు పనితీరు సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఒలంపియాడ్‌లో ఎంజీఎం విద్యార్థిని సత్తా



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఇటీవల జరిగిన ఎస్ఎఫ్ ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో ఎంజీఎం పాఠశాలకు చెంది 6వ తరగతి విద్యార్థిని నైనిత సత్తా చాటి ఇంటర్నేషనల్ ర్యాంకు 13,424, రాష్ట్ర ర్యాంకు 625 సాధించింది. ఎస్ఓఎఫ్ నుంచి విద్యార్థినికి సర్టిఫికెట్, పతకం ఇచ్చారు. శుక్రవారం ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునిరత్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

తోతాపురి రకం మామిడికి నాలుగు రూపాయలు సబ్సిడీ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలానికి చెందిన తోతాపురి మామిడి పంట పండించిన రైతులకు కేజీకి నాలుగు రూపాయలు చొప్పున ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ గీత కుమారి, హార్టికల్చర్ ఆఫీసర్ మౌనిక తెలియజేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో పత్రిక ముఖంగా రైతులకు తెలియజేసే విధంగా ఒక ప్రకటనను వెలువరించారు. తమ పంచాయితీ వీఆర్వోలను అగ్రికల్చర్ సిబ్బందిని సంప్రదించవలసిందిగా ఈ సందర్భంగా వారు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మామిడి రైతులకు ధరలు లేని కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసినదే. ఈ కారణం చేత జిల్లా వ్యాప్తంగా తోతాపురి మామిడికాయలకు రైతు పండించిన పంటను బట్టి కేజీకి నాలుగు రూపాయలు చొప్పున ఎన్ని క్వింటాళ్ల పంట ఉంటే అంత నగదును సబ్సిడీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్నట్లు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ గీతా కుమారి తెలియజేశారు. సబ్సిడీ అందుకునే పంటను రైతులు అమ్ముకోవచ్చునని, ఏమైనా చేసుకోవచ్చు అని దీనికిగాను రైతు యొక్క ఆధార్ కార్డు బ్యాంకు పాస్బుక్ సంబంధిత అధికారుల యొక్క టోకెన్లను తీసుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు తెలియని రైతులు ఈ విషయాన్ని తెలుసుకొని తమ దృష్టికి తేవాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ విషయమై కొందరు రైతులు ఇదివరకే పంటను కోసి తక్కువ ధరలకు ఇవ్వడం పారబోయడం మామిడి తోటలోనే రాలిపోవడం కుళ్ళిపోవడం జరిగిందని వారికి కూడా ఈ సబ్సిడీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నారు. ఈ సమావేశంలో అగ్రికల్చర్ ఆఫీసర్ గీతా కుమారి తో పాటు హార్టికల్చర్ ఆఫీసర్ మౌనిక రెవిన్యూ ఇన్స్పెక్టర్ దాము విఆర్వోలు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

6న జూనోసిస్ డే

విశాలాంధ్ర-గూడూరు: జులై 6వ తేదీ జూనోసిస్ డే సందర్భంగా గూడూరు పట్టణం లోని ప్రాంతీయ పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు ర్యాబిస్ వ్యాధి రాకుండా ఉచిత టీకాలను వేస్తామని గూడూరు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతులు, పెంపుడు కుక్కలు, పిల్లులు యజమానులకు జంతువుల నుండి పశువులకు, మనుషుల నుండి జంతువులకు సంక్రమించు వ్యాధులు (జూనోటిక్ వ్యాధులు) గురించి అవగాహణ కల్పిస్తారన్నారు. కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా ఉచితంగా టీకాలు వేస్తామని తెలిపారు. పెంపుడు జంతువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-రొంపిచెర్ల: బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లిన ఆరుగురు ఉపాధ్యాయులకు రొంపిచెర్ల ఉర్దూ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చిత్తూరు జిల్లా ఇన్చార్జి డి,వై.ఈవో ఇందిరా మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్ర మైందన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. విద్యార్థులు జీవితాలు ఉపాధ్యాయులు చేతులలోనే ఉన్నాయన్నారు. విద్యాబుద్ధులు నేర్పించి మంచి మార్గంలో నడిచే విధంగా విద్యార్థులను తయారు చేయాలన్నారు. ఉర్దూ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10,000 ఇస్తానని సర్పంచ్ ఇబ్రహీంఖాన్ ప్రకటించారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రకాష్, నసీమా, అనీఫా, ఫయాజ్, శైలజ, రేణుక లను పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వజ్రం వైష్ణవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో వారాహి దేవి నవరాత్రులలో 9వ రోజున శ్రీ వజ్ర వైష్ణవిగా అమ్మవారు దర్శనమిచ్చారు ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే అమ్మవారికి పంచామృత అభిషేకాలు చేశారు. అనంతరం రంగురంగు పూలతో అంగరంగ వైభవంగా అమ్మవారిని అలంకరించారు. ఈ రోజున అమ్మవారిని దర్శించుకున్న వారికి ఆరోగ్యం,పరాక్రమం, కుండలిని జాగ్రతం, భూ,గృహ సమస్య పరిష్కారం జరుగును అమ్మవారిని రామసముద్రం పుంగనూరు చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు దర్శనం చేసుకుని ఎంతో ఆనందంగా సౌందర్యలహరి,లలితా సహస్రనామం పారాయణం చేశారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయదారులుగా పుంగనూరుకు చెందిన శ్రీనివాసులు ధర్మపత్ని యశోద, చౌడేపల్లి కి చెందిన వాసుదేవులు ధర్మపత్ని రమాదేవి,తెల్ల నీళ్లపల్లి చెందిన ఓబుల్ రెడ్డి ధర్మపత్ని మాలతి వ్యవహరించారు.

నంద మెడికల్స్ అధినేత నరసింహులు దాతృత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని నంద మెడికల్స్ అధినేత కొండూరు నరసింహులు (నంద) దాతృత్వం చాటుకున్నారు. తొట్టంబేడు పరిధిలోని చెన్నై రోడ్డులో నిర్మిస్తున్న చిలక మహాలక్ష్మి ఆలయ నిర్మాణానికి తన జన్మదినం పురస్కరించుకుని శుక్రవారం ఆయన రూ.10,116లు విరాళంగా అందిం చారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ విరాళం స్వీకరిం చారు. దాత కొండూరు నరసింహులుకు వారు కృతజ్ఞ తలు తెలియచేశారు. అదేవిధంగా అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కె.చంద్రశేఖర్ నాయుడు, వి.రమణారెడ్డి, జి.వెంకటరమణనాయుడు, ఎం.సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన కోసం అందరం కలిసి అడుగులు ముందుకు వేద్దాం

నియోజకవర్గ స్థాయి అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర-సత్యవేడు: పేదరిక నిర్మూలన కోసం అందరం కలిసి అడుగులు ముందుకు వేద్దామని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో విజన్ ప్రోగ్రామ్ కన్వీనర్,ఎంపీడీవో త్రివిక్రమరావు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ముందుచూపు (విజన్) కార్యాచరణ 2047 ప్రణాళిక తయారీపై ఏడు మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ నియోజకవర్గంలోని అపారమైన వనరులను సద్వినియోగం చేసుకునేల విజన్ కార్యాచరణ ప్రణాళిక ఉండాలన్నారు. ప్రధానంగా ఇక్కడ ప్రసిద్దిగాంచిన కైలాసకోన, రామగిరి, సురుటుపల్లి,ఉబ్బలమడుగు, భూపతిశ్వర కోన, ఆరనియార్ ప్రాజెక్టు వంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి విజన్ ప్రణాళికలో పొందుపరచాలన్నారు. ఇదేగాక శ్రీసిటీ పారిశ్రామిక వాడ విస్తరిస్తున్న నేపథ్యంలో వాటిలోని అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సుపరిపాలనకు నాందిపలికామన్నారు.రాష్ట్రం ఇప్పుడిప్పుడే విధ్వంసం నుంచి వికాసం వైపు పరుగులు తీస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు సూపర్ సిక్స్ పథకాలను దసలవారీగా అమలు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఆడబిడ్డ నిధి అమలు అవుతుందన్నారు.ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపు కార్యాచరణ ప్రణాళికను రూపకల్పన చేస్తున్నారన్నారు. అయితే ఈ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన వనరులను గుర్తించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నట్టు ఆయన చెప్పారు. అభివృద్ధి పరంగా ఎవరి నుంచి ఒత్తిడి వచ్చిన అధికారులు తల వంచాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని పనులు విజన్ -2047 ద్వారా పొందుపరుస్తామన్నారు. పైగా స్మశానాలు సంబంధించి సంబంధిత రెవెన్యూ అధికారులు వివాదం లేని స్థలాల జాబితా ఇస్తే ఉపాధి హామీ పథక నిధులతో అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు బాలాజీ నాయక్, మహమ్మద్ రఫీ, మాలతి, వెంకటరత్నమ్మ, ప్రసాద్, హౌసింగ్ డిఈ శేషగిరి, పిచ్చాటూరు తహసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం, స్థానిక రెవిన్యూ డిటి త్యాగరాజు, మండల పరిషత్ ఏఈ ఇబ్రహీం ఖాన్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శైలజ, ఎంఈఓ రవి,వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్, ఉపాధి ఏపీవో విజయ భాస్కర్ తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

టీడీపీతోనే సుపరిపాలన సాధ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీతోనే సుపరిపాలన సాధ్యమని టీడీపీనాయకులు అన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాలతో టీడీపీనాయకులు సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీకాళహస్తి మండలం మంగళపురి, ముచ్చివోలు పర్యటించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈఆ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, పాపిరెడ్డి, కామేష్ యాదవ్, సుబ్బారెడ్డి, కృష్ణ యాదవ్, రవీంద్రరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, రమేష్, సుభాషిణి, సుబ్రహ్మణ్యంనాయుడు, కృష్ణారెడ్డి, నరసయ్య, రమేష్ నాయుడు, వెంకటయ్య, కృష్ణమనాయుడు, వెంకట సుబ్బారెడ్డి, మల్లిపెంచలరెడ్డి, చలమారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

తహసీల్దారుకు సన్మానం

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండల తహసీల్దారుగా భారతి ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈనేపథ్యంలో శుక్రవారం ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో యానాది కార్యకర్తలు మైథిలి, రవీంద్ర, కిరణ్, ప్రగతి సంస్థ సభ్యులు చందమామల కోటయ్య గంధం లత, మధుకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి మోహనరంగా జయంతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు శుక్రవారం ఘనంగా వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలను నిర్వహించారు. అందులో భాగంగా ప్రభుత్వాస్పత్రి మార్గంలో ఉన్న మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. అనంతరం పాతబస్టాండు కూడలి వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోలా గోవర్ధన్, కొండేటి గోపాల్, చందురాయల్, మున్నా రాయల్, రామిశెట్టి డిల్లీ, సుధాకర్, ఆర్టీసీ మురళి, ప్రసాద్ రాయల్ పాల్గొన్నారు.

ఆలయం వద్ద అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటి నగరం: శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామి ఆలయం వద్ద చెన్నై కు చెందిన కన్నయ్య మనవడు అశ్విన్, పద్మప్రియ కార్వేటినగరం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మేళం రవి యాదవ్, కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి కోశాధికారి లక్ష్మీపతి, ఉప కోశాధికారి సాయి రాయల్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలి

విశాలాంధ్ర-సత్యవేడు: అర్హులైన ఆర్టీసీ ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పించాలని సత్యవేడు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ మధుబాబు కోరారు. శుక్రవారం ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ వద్ద పలువురు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి మధుబాబు మాట్లాడుతూ పదోన్నతులకు సంబంధించి ముఖ్యమంత్రి వద్ద పెండింగ్లో ఉన్న ఫైలు క్లియరెన్స్ ఇచ్చి అర్హులైన ఉద్యోగులు 3000 మందికి న్యాయం చేయాలన్నారు. పైగా అన్ని స్థాయిల్లోనూ ఉద్యోగుల కొరత ఉన్న నేపథ్యంలో కొత్తగా నియామకాలు చేపట్టాలని ఆయన కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి మహేశ్వర మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి చెల్లించవలసిన డిఏ పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. 12వ పిఆర్సికి సంబంధించి వెంటనే కమిషన్ వేసి ఐఆర్ ప్రకటించాలన్నారు. మహిళలు ఉచిత బస్సు పథకం విజయవంతంగా కొనసాగాలంటే కొత్తగా 2500 బస్సులు కొనుగోలు చేసి అందుకు తగ్గట్టు సిబ్బంది కొరతను తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు మనోహర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య, ఉన్నత సహాదారి వెంకటయ్య, గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శులు శ్మనస్వామి, రాజా, కోశాధికారి కార్తిక్, డిపో నాయకులు గోవర్ధన్, శేఖర్, శేఖర్, వెంకటయ్య, శ్రీనివాసులు, శంకర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

టిడిపి తోనే సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఏపీలోని టిడిపి ప్రభుత్వం తోనే సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ నేతలు మిన్నల్ రవి, పేట బాలాజీ రెడ్డి, టిడిపి మహిళా పట్టణ కార్యదర్శి కుమారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 9 వ వార్డు పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. వార్డు పరిధిలోని ఇంటింటికి వెళ్లి గడిచిన ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి అమలు చేసిన సంక్షేమ పథకాలను కరపత్రాలు రూపంలో పంచుతూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

కార్మిక సంఘాలకు ఏఐటియుసి నగర అధ్యక్షులు కే.వై.రాజా పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి బైరాగి పట్టెడ ఏఐటియుసి ఆఫీసు వద్ద దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేవై రాజా మాట్లాడుతూ కార్మికులు పోరాడే సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి 23 కార్మిక చట్టాలకు మంగళం పాడడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు పెద్దపీట వేస్తున్నాము అని చెప్పుతూ కార్మికులకు వ్యతిరేకమైన కార్మిక చట్టాలను హరిస్తున్న ప్రభుత్వం తక్షణమే యధావిధిగా కార్మిక హక్కులు కొనసాగించాలని కార్మికుల పనిగంటలు ఎనిమిది గంటలు ఉండాలని అసంఘటిత రంగ ఆటో, అమాలి, ఆకర్స్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కనీస వేతనం 29 వేల రూపాయలు ఇవ్వాలని, ఆశ, అంగన్వాడి, మిడ్ డే మిల్స్ ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందజేయాలని, రైతులకు పంట నష్టపరిహారాలు చెల్లించాలని పలు డిమాండ్ల పైన దేశ వ్యాప్త జరిగే సార్వత్రిక సమ్మెలో తిరుపతిలో పెద్ద ఎత్తున కార్మిక కర్షక ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సమ్మెలో భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది.కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మికులకు వ్యతిరేకంగా చేస్తున్న ప్రభుత్వాన్ని ఎండగట్టాలని 14 సంవత్సరాల సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల కార్మికులకు మేలు చేస్తున్నామని చెబుతున్న ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇంతవరకు అమలులోకి రాకపోవడం చాలా దారుణమని ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల అయిపోయిన తర్వాత అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు కార్మికులకు మొండి చేయి చూపుతున్నది.కాబట్టి ప్రతి ఒక్కరు ఈ సమ్మెలో భాగస్వాములు కావాలని తెలియజేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి శివ, బిఎస్ఎన్ఎల్ కన్వీనర్ గోవిందస్వామి, ఆటో యూనియన్ నగర అధ్యక్షులు సురేష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు హరి, రవి మహిళా ఆటో యూనియన్ ప్రమీలమ్మ, వీధి వ్యాపారస్తుల సంఘం నగర కార్యదర్శి శీను, గుజిరి వ్యాపారస్తుల సంఘం జిల్లా కార్యదర్శి అల్లా బాషా, రాము మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- ఏ. ఐ.టి. యు.సి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్
- ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-గూడూరు: ఈనెల 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేద్దాం అని ఏ. ఐ.టి. యు.సి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ గూడూరు నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మె తిరుపతి జిల్లాలో ముఖ్యంగా గూడూరు పట్టణం లో కార్మిక సత్తా చాటాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, ముఖ్యంగా 29 కార్మిక చట్టాలు రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని ఈ లేబర్ కోడ్‌లు అమలులోకి వస్తే ఎనిమిది గంటల పని విధానం రద్దయి 10 నుండి 12 గంటలు పనిచేయవలసి వస్తుందని తెలిపారు.సంఘం పెట్టుకునే హక్కును కార్మిక వర్గం కోల్పోతారని సమ్మె చేసే హక్కును కార్మిక వర్గం వదులుకోవాల్సి వస్తుందని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు సార్వత్రిక సమ్మె.. ఈ సమ్మెలో కార్మిక వర్గం సత్తా చాటాలని వారు అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని సాహసం మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ క్యాబినెట్ చేపట్టిందని నరేంద్ర మోడీ మెప్పు కోసం పెట్టుబడిదారుల ను సంతోష పరచడంలో భాగంగా కూటమి క్యాబినెట్ ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటలకు పైగా పని చేయాలి అని తీర్మానం చేయడం చాలా సిగ్గుచేటని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అంగన్వాడి, ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లలో పనిచేస్తున్న లక్షలాదిమంది కార్మికులకువర్తించేలా వెంటనే జీవోను విడుదల చేయాలని పేర్కొన్నారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వక, సంక్షేమ పథకాలు అమలుపరచకుండా కార్మికులకు కూటమి ప్రభుత్వం తీవ్రమైన ద్రోహం చేస్తోందని ఎద్దేవా చేశారు. అనంతరం ఏఐటీయూసీ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి నారాయణ గూడూరు పట్టణం లో సమ్మెకు అనుసరించవలసిన ప్రణాళికను ప్రవేశపెట్టారు. అదేవిధంగా ఈనెల 9వ తేదీన సమ్మె జయప్రదం చేయాలని 6 వ తేదీ బైక్ ర్యాలీలు చేపట్టాలని తీర్మానించారు. అదేవిధంగా జూలై 20 వ తేదీన గూడూరులో ఏ.ఐ.టి.యు.సి నియోజవర్గ సమితి సమావేశం నిర్వహిస్తున్నట్లు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి జిల్లా సమితి సభ్యులు ఎంఆర్ పల్లి శ్రీనివాసులు, ఏ.ఐ.టి.యూ.సి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సివిఆర్ కుమార్, చిల్లకూరు సీపీఐ మండల కార్యదర్శి రమేష్ ,సునీల్, భాస్కర్, వెంకటయ్య, రాఘువయ్య, నరసింహులు శెట్టి, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-పలమనేరు: ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే సంక్షేమ మంచి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు. పలమనేరు మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు నందు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సత్య గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరిస్తూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణి చేశారు. అదేవిధంగా ప్రజల వ్యక్తిగత మరియు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. ఇలా ఉండగా వార్డులో అడుగడుగునా ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏడాది పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైకాపా అర్ధరహిత విమర్శలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్. వి.బాలాజీ, అర్బిసి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా, బీఆర్సి కుమార్,కిరణ్, రూపేష్, సుదర్శన్ బాలాజీ, సురేష్ లతో పాటు జనసేన నాయకులు దిలీప్, హరీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వారాహి అమ్మవారికి మాంగళ్య పూజలు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు సమీపంలో ఉన్న పరమేశ్వర మంగళం నగిరి మధ్యలో శ్రీ దక్షిణ కాళీ వారాహి శక్తిపీఠం లో జూన్ 25 నుండి జులై 04 నిర్వహిస్తున్న వరాహి నవరాత్రులు ఆసాడ గుప్త నవరాత్రి మహోత్సవం సందర్భంగా చివరి రోజు నాలుగో తారీఖున శుక్రవారం ఉదయం తొమ్మిది నుండి వారాహి విశేష అలంకరణతో బాల పూజ, కన్య పూజ, మాంగల్య పూజ హోమాలతో విజయవంతంగా నిర్వహించి మరియు500 మందికి అన్నదానం కార్యక్రమాన్ని విశేషంగా కార్యక్రమాన్ని నిర్వహించడం చైర్మన్ మోహనమ్మ తెలియజేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ముందుగానే పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాంగళ్య పూజలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి విలువైన పట్టు చీరలు 150 మంది సుమంగళి పూజ నిర్వహించి భక్తులను విశేషంగా వరాహి అలంకరణతో భక్తులు అధిక సంఖ్యలో రావడం విశేష అలంకరణతో చివరి రోజుగా భక్తులను దశనార్థం క్యూలైన్లలో అనుమతించడం జరిగినది వారికి పసుపు కుంకుమ గాజులు చీర ఇవ్వడం జరిగినది ఆలయ పూజా కార్యక్రమం 10 రోజులు పాటు రుతుపవన్ హోమ అలంకరణ, దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతంగా చివరి రోజున అమ్మవారి మాంగల్య పూజ అందరికీ అందే విధంగా పూజారి రుతుపవన్ తెలియపరిచారు.

ఆలరించిన అర్జునుని తపస్సు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వంలో భాగంగా శుక్రవారం అర్జునుని తపస్సు భక్తులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజాకార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు గాజుల కండిగ గ్రామస్తులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్జున తపస్సు అందరిని ఆకట్టుకొంది. అదే విదంగా ఈశ్వరునికోసం అర్జునుడు చేసిన తపస్సు ఘట్టాన్ని కళ్లకు కట్టినట్లుగా భాగతారిణి రెడ్డెమ్మ గాత్రకచ్చేరి నిర్వహించారు. అంతకు ముందు శివ పార్వతులను నంది వాహనంపై ప్రతిష్ఠించి గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు రవియాదవు. ప్రధాన కార్యదర్శి గౌతంరాజు, ఉపాధ్యక్షుడు కట్లరవిరెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, ఉప కోశాధికారి సాయిరాయల్, అర్చకులు సుమన్ యాదవ్, అలంకరణ ఆచార్యులు బాబు ఆచారి, కుమార్ ఆచారి పలువురు భక్తులు పాల్గొన్నారు.

చింతవరం కొత్తపాళెంలో యంయల్ఏ పాశిం

విశాలాంధ్ర-చిల్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో తొలి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ గురువారం రాత్రి చింతవరం గ్రామ పంచాయతీ మొగిలిగుంట కొత్తపాళెం గ్రామంలో ఇంటింటికి స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి, పేదలకు, బడుగు బలహీన వర్గాలు, వృద్ధులు మరియు వితంతువులకు 4000 వేల రూపాయలు, దివ్యాంగులకు, కుష్టు వ్యాధిగ్రస్తులకు 6000 వేల రూపాయలు, కిడ్నీ, కాలేయం మరియు తలసేమియా భాధితులకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15000 రూపాయలు నెల నెల ఒకటవ తారీఖున రాష్ట్రం లోని ప్రతి ఇంటిలోని లబ్దిదారులకు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా భాధ్యతగా నగదు పంపిణీ చేస్తున్న విషయం తెలియచేసారు. రాష్ట్రంలో మొత్తం 65 లక్షల లబ్దిదారులకు లబ్ది చేకూరుస్తున్నారని ప్రకటించారు. మహిళకు 3 వంట గ్యాస్ సిలిండర్లు దీపం పథకం ద్వారా ఉచితంగా ఇస్తున్నారని, ఆగస్టు నెల 15 నుంచి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ ల ద్వారా 5 రూపాయలకు నాణ్యమైన భోజనం ఇస్తున్న విషయం గుర్తు చేసారు. పేదల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం నిరంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, టీడీపీ నాయకులు నేలటూరు చిరంజీవి, ఒబ్బాయి శివకుమార్, మోమిడి వెంకటకృష్ణయ్య, తిక్కవరం సర్పంచ్ ఓడూరు సత్యనారాయణ రెడ్డి, స్థానికులు %×అష్ఠఘతీవ్రవ% సుబ్రమణ్యం స్వామి, సాయి భార్గవ్, కే.సాయిబాబా, కోట క్రిష్ణయ్య, ఉలసా వెంకటేశ్వర్లు, వెంపులూరు రవీంద్ర గౌడ్, జనసేన నాయకులుమారణి సుబ్రమణ్యం, కొట్టే రాజేష్ తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

హామీల అమలు చేయని మోసగాళ్లు చంద్రబాబు, పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర-కార్వేటినగరం: అధికార దాహంతో కనబడిన వారందరితో చేతులు కలిపి, అధికారం చేతికి వచ్చాక ఇచ్చిన మాట మర్చిపోయిన మోసగాళ్లు చంద్రబాబు, పవన్ కళ్యాణని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. శుక్రవారం కొల్లగుంట చెక్పోస్టు సమీపంలోని వెట్రివేల్ కళ్యాణ మండపంలో నియోజకవర్గం సమన్వయ కర్త కృపాలక్ష్మి, ఎంపీపీ లతాబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రీకాలింగ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో క్యూర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ పిల్లనిచ్చిన సొంత మామ ఎన్టీఆర్ ను వెన్ను పోటు పొడిచిన చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలను మోసం చేయడం ఒక లెక్కకాదని, అబద్ధాలు, మోశాలు, వెన్నుపోటులు వంటివి బాబుకు వెన్నెతో పెట్టిన విద్య అన్నారు. అలాంటి వాటిలో చంద్రబాబు పేరును గిన్నీస్ బుక్స్‌లో ఎక్కించాలన్నారు. సంపద సృష్టిస్తా అంటూ ప్రజలను ఓట్లకోసం మభ్యపెట్టిన చంద్రబాబు కూటమి ఎమ్మెల్యేలు అడవులు. గుట్టలను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, అదేనా బాబు దృష్టిలో సంపద సృష్టించడం అని చురకలు అంటించారు. నెల రోజులకు పైగా మామిడి రైతులు గిట్టుబాటు ధరలేక, పండించిన పంటను తరలించ లేక తల్లిడిల్లి పోతుంటే ఏమి ఎరగనట్లు బాబు మోహం వెల్లబెట్టం దారుణంగా ఉందన్నారు. పేదల ఓట్ల కోసం పంపిణీ చేసిన కూపన్లకు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వారి ఖాతాల్లో రూ.5 వేలు చొప్పున జదుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు, కార్వేటి నగరం సర్పంచ్ ధనంజయ వర్మ, మండల కో ఆప్షన్ నెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, ఇవి చందు రాజు, మండల మహిళా అధ్యక్షురాలు మోహనకుమారి, ఆకుల గోపి, లోకనాథం నాయుడు, మునికృష్ణ, శ్రీనివాసులు రెడ్డి, పురంధర్, ధనశేఖర్ వర్మ, పలువురు పాల్గొన్నారు.

జీ తెలుగు సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం

విశాలాంధ్ర- తిరుపతి: ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్ట్‌లతో సాగే సీరియళ్లను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్‌ను అందించేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి'. కుటుంబ బాధ్యతలు, ప్రేమ, త్యాగం వంటి భావోద్వేగాలతో అల్లుకున్న కథతో రూపొందుతున్న 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం, సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు, జీ తెలుగులో చూడవచ్చు. కుటుంబ నేపథ్యంలో రూపొందుతున్న ఈ ధారావాహికలో స్వామి, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అలీ రెజా, సాండ్ర, సంధ్య, రాజేష్, నిహాల్, మహర్షి రాఘవ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఆటో విజయశాంతి సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఆటో విజయశాంతి సీరియల్ ఉంటుంది. ఆటో విజయశాంతి సీరియల్ కథ కుటుంబ బాధ్యతలు, బంధాల చుట్టూ అల్లుకున్న కథతో రూపొందుతోంది. చెల్లెళ్లను ప్రేమగా పెంచుకునే రజనీకాంత్ (అలీ రెజా) ఓ ప్రమాదంలో చనిపోవడంతో కథ మొదలవుతుంది. అన్న బాధ్యతలను నెరవేర్చేందుకు ఆటో డ్రైవర్‌గా మారుతుంది విజయశాంతి(వర్షిణి). అన్న చావుకి కారణమైన వాళ్లపై పగ సాధించాలనుకుంటుంది దుర్గ(సాండ్ర). అనుకోకుండా విజయశాంతి జీవితంలోకి వస్తాడు చిరంజీవి(స్వామి). తల్లిని కోల్పోయి, తండ్రి ప్రేమకు నోచుకోని చిరంజీవి, విజయశాంతి మనసు ఎలా గెలుస్తాడు? తన అన్న చావుకి ప్రతీకారం తీర్చుకునేందుకు దుర్గ ఏం చేయబోతోంది? అనే విషయాలు తెలుసుకోవాలంటే ఈ సీరియల్ చూడాల్సిందే.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పెండింగ్‌లో ఉన్న డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు రూ.6,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సంర్భంగా బండి చలపతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక కోర్సు పూర్తి చేసుకున్న ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కోర్స్ పూర్తిచేసుకున్న పై చదువులకు వెళ్లలేక ఉద్యోగాలకు వెళ్లలేక విద్యార్థులు చిన్నాచితకా పనులు చేసుకుంటున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని వినూత్నంగా నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మా ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు చెల్లిస్తామని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యులు ఆ ప్రకటనలు చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో డబ్బులు ప్రకటించినప్పటికీ నేటికీ విద్యార్థుల ఖాతాలలో జమ కాక కళాశాలకు వెళ్తే సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కోర్స్ పూర్తిచేసుకుని ఉద్యోగం వచ్చినప్పటికీ సర్టిఫికెట్లు లేక చేతికి వచ్చిన ఉద్యోగం వెళ్లిపోయిందని బాధతో ఈ రాష్ట్రంలో నిరుద్యోగులు ఆత్మహత్యలు వైపు వెళ్తా ఉన్నారు. ఎన్నికలలో ప్రధాన హామీగా ఉన్న పీజీ విద్యార్థులకు ఇచ్చిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77వ పేద మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక దూరమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఈ సమస్యపైన జులై 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం కార్యదర్శి అఖి, నవీన్, కార్తీక్, పునీత్, సుబ్రహ్మణ్యం తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

డెంగీతో భయం వద్దు: డాక్టర్ శ్రీ లక్ష్మి

విశాలాంధ్ర-రేణిగుంట: డెంగి వ్యాధితో భయం వద్దు అని తారకరామా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రెడ్డివారి శ్రీ లక్ష్మి తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి మాసోత్సవాలు సందర్భంగా కృష్ణాపురం స్కూల్ విద్యార్థులతో ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ ఏ. డి. స్. ఈజిప్ట్ దోమ పగటి పూట కుడితే ఈ వ్యాధి వస్తుంది అన్నారు. సాధారణంగా దోమ కాటుకు గురైన 2,7 రోజుల తర్వాత డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ లక్షణాలు 7, 10 రోజులు వరకు ఉంటాయన్నారు. డెంగ్యూ రాకుండా జాగ్రత్తలు పడడం ఉత్తమం. దోమలు కుట్టకుండా చూసుకుంటే డెంగ్యూ జ్వరం రాకుండా చూసుకోవచ్చు అని తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి వ్యక్తి నుండి వ్యక్తికి వ్యాపించదన్నారు. డెంగ్యూ జ్వరం తలనొప్పి, దద్దుర్లు, శరీరం అంతా నొప్పిని కలిగిస్తుందన్నారు. అలాగే క్రమం తప్పకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే పూల, కుండీలు, డ్రమ్ములు, డబ్బాల్లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం. రేవతి, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు పునరావాసం కల్పించండి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు: పుత్తూరు మండలం తడుకు పంచాయతీ పరిధిలోని సదాశివపురం, టీఆర్కండ్రిగ ఎస్టీ, ఎస్సీ కాలనీ ప్రజలకు పునరావాసం కల్పించాలని శ్రీబాలాజీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సమితి నాయకులు వెంకటేష్ డిమాండ్ చేశారు. తడుకు రెవెన్యూ లెక్కదాఖలాలలో నెలకొల్పపడుతున్న వేణుగోపాల్ సాగర్ ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న గ్రామాల ప్రజలకు పురావాసం కల్పించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ వేణుగోపాల్ సాగర్ నిర్మాణంలో సదాశివపురం, టీఆర్ కండ్రిగ ఎస్టీ, ఎస్సీ కాలనీలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని, దీనిని అధికారులు సైతం ధృవీకరించారన్నారు. ఈ కాలనీలకు సంబంధించి 180 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొనిదని, వీరికి మందస్తుగా పురవాసం కల్పించాలని కోరారు. అలాగే విద్యుత్ సదాశివపురంలో నివసిస్తున్న కొండ యానాది తెగలకు చెందిన ఎస్టీ ప్రజలకు ఇప్పటి వరకు ఆధార కార్డులు, రేషన్ కార్డులు లేకపోవడం అత్యంత దారుణమ న్నారు. వెంటనే వీరికి కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఇంటి స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణాలకు ప్రొసీడింగ్స్ ఇప్పించాలని కోరారు.

మొక్కలను నాటుదాం.. ప్రకృతిని సంరక్షిద్దాం

విశాలాంధ్ర-తొట్టంబేడు: మొక్కలను నాటి ప్రకృతిని సంరక్షిద్దామని తొట్టంబేడు మండలం కన్నలి జడీప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత అన్నారు. మండలంలోని పెద్ద కన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు లత, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, నాగేశ్వర్ నాయక్, శివరంజని అభ్యర్థన మేరకు పాఠశాల ఆవరణలో సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200 మొక్కలను శుక్రవారం నాటారు. సంస్థ వ్యవస్థాపకులు కేశవులు మాట్లాడుతూ 'చెట్లంటే మన ఊపిరి మన ఊపిరికి స్వచ్ఛమైన ఆక్సి జన్ అందించాలి అంటే మొక్కలు చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరంజని, సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ సోల్జర్స్, లక్కీ, గురప్ప, చెంగల్ రాయల్, హేమంత్,సుకుమార్, దేవ, లోకేష్, ఢిల్లీ, మౌళి, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలి

తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాల గురవం బాబు

విశాలాంధ్ర-తడ: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేయాలని పార్టీలో ఒడిదుడుతులను తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ ముందుకు సాగాలని తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల గురవం బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం తడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయం, ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి గారి కల దేశ ప్రధానిగా రాహుల్ గాంధీనీ చేయడం కోసమే ఆమె కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారన్నారు. కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బిజెపికి వైసిపికి తొత్తులుగా మారి వారి స్వలాభాల కోసం పార్టీని వాడుకుంటున్నారనీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అండగా ఉండాల్సింది పోయి పార్టీ నాయకులను కార్యకర్తలను పట్టించుకోకపోవడలేదని వాపోయారు. ముఖ్యంగా తిరుపతి జిల్లాను చింతామోహన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను రెండు వర్గాలుగా విడగొట్టి పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారనీ బిజెపి పార్టీ తోను వైఎస్ఆర్సిపి తోను తొత్తులుగా మారుతున్నారన్నారు. తూతూ మంత్రంగా ప్రెస్ మీట్ లు పెడుతున్నారే గాని పార్టీ బలో పేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదనీ ఒక్కసారి అయినా మండల గ్రామ బూత్ కమిటీలు ఎప్పుడైనా వేశారా, పార్టీ నాయకులతో గాని కార్యకర్తలతో కానీ చర్చించారా అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు బాస్కర్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాబు, మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఓబీసీ ఉపాధ్యక్షులు నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

'సుపరిపాలనలో తొలి అడుగు'కు విశేష స్పందన

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని దిగువపల్లి గ్రామపంచాయతీ పరిసర గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో కూటమి ప్రభుత్వ కొత్త కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ వెళుతున్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఏడాది పాలన, సూపర్ 6 అమలుపై ప్రజలకు ప్రత్యక్షంగా వివరణ కరపత్రాలు పంచుతూ ప్రజల నుంచి అభిప్రాయ సేకరణకూటమి పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందుతున్నాయని ప్రజల హర్షంఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణంలో ప్రారంభించింది. ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమ యొక్క ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటినీ సందర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న 'సూపర్ 6' హామీల పురోగతిని ప్రజలకు వివరిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు వివరాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ పతి రాజు, ప్రదీప్ రాజు, సింగిల్ విండో చైర్మన్ హరి రాయల్, బి.జె.పి.మండలాధ్యక్షులు కడియాలు మనోహర్, యువ నాయకుడు కార్తీక్, సాగర్, మంజునాథ్ రెడ్డి,గంగాధర్ రెడ్డి,కుమార్ రెడ్డి, నారాయణ రాజు, నాగరాజ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ యువత ఉపాధ్యక్షులు నాగరాజ రెడ్డి, బోయకొండ రామకృష్ణ, శివన్న, కొలింపల్లి గణేష్, మల్లికార్జున, శంకర్ రాజు, ప్రహల్లాద, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇ.ఎస్.ఐ ఆసుపత్రిని తనిఖీ చేసిన రాష్ట్ర బీమా వైద్య సేవలు శాఖ డైరెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక ఆర్. సి. రోడ్ కార్మిక రాజ్య బీమా (ఇ.ఎస్.ఐ) ఆసుపత్రి ని రాష్ట్ర బీమా వైద్య సేవలు శాఖ డైరెక్టర్ వి.ఆంజనేయులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అవుట్ పేషెంట్ బ్లాక్, ఫార్మసీ, ఇన్ పేషెంట్స్ వార్డు వంటి విభాగాలను తనిఖీ చేసి ఆసుపత్రి లో రోగులకు అందుతున్న వైద్య సేవలను రోగుల నుండి నేరుగా అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆహారం (డైట్) సరైన వేళల్లో ఇస్తున్నారా? లేదా? అన్న సమాచారాన్ని రోగుల నుండి ఆరా తీశారు. రోగులకు ఇస్తున్న ట్రీట్మెంట్ విషయాలను మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం.శ్యాంబాబు ద్వారా అడిగి తెలుసుకున్నారు. అలాగే సెంట్రల్ డ్రగ్ స్టోర్ రికార్డులు తనిఖీ చేశారు. ఆపై ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు తో పాటు ఆసుపత్రి లోని డాక్టర్స్, సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి. ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రములోని అన్ని ఈ. ఎస్. ఐ. ఆసుపత్రులకు అవసరమైన సర్జికల్, ల్యాబ్ ఐటమ్స్ వంటి వాటిని సుమారు 11కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వ ఏపిఎంఎస్ఐడిసి సంస్థ ద్వారా సమకూర్చుకొనెందుకు చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ నర్సింగ్, పారా మెడికల్ ఉద్యోగులు తమను ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా మార్చే విషయమై, జీతాల పెంపు, ఉద్యోగ భద్రత విషయమై హౌస్ కీపింగ్, సెక్యూరిటీ సిబ్బంది రాష్ట్ర డైరెక్టర్ ఆంజనేయులు కు విన్నవించుకొన్నారు. ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం.శ్యాంబాబు, ఆర్.ఎం.ఓ. డాక్టర్. ఎ.వి.ఎస్. ప్రసాద్, ఇతర డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి నేత వెంకటముని పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర-చంద్రగిరి: భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటముని పుట్టినరోజు వేడుకలును ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇలా అనేక పుట్టినరోజు కార్యక్రమాలు జరుపుకోవాలని జిల్లా ఉపాధ్యక్షులు ఖాయం హరినాథ్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ కుమార్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు సంగీతం దొరస్వామి, రూపేష్ కుమార్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మునయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఇందు శేఖర్, మండల వైస్ ప్రెసిడెంట్ టిపి ప్రసాద్, మోహన రాజులు, గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు విడుదలచేయాలి

యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి : ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని, యువగలం పాద యాత్రలో నారా లోకేష్ గారు ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో ఉన్నటువంటి ఎంఆర్ పల్లి సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కానాల శివారెడ్డి ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా కార్యదర్శి సి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక కోర్సు పూర్తి చేసుకున్న ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కోర్స్ పూర్తిచేసు కున్న పై చదువులకు వెళ్లలేక ఉద్యోగాలకు వెళ్లలేక విద్యార్థులు చిన్నాచితకా పనులు చేసుకుంటున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని వినూత్నంగా నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు మా ప్రభుత్వం ఫీజు నెంబర్స్మెంటు వసతి దీవెన బకాయిలు చెల్లిస్తామని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యులు ఆ ప్రకటనలు చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో డబ్బులు ప్రకటించినప్పటికీ నేటికీ విద్యార్థుల ఖాతాలలో జమ కాక కళాశాలకు వెళ్తే సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కోర్స్ పూర్తిచేసుకుని ఉద్యోగం వచ్చినప్పటికీ సర్టిఫికెట్లు లేక చేతికి వచ్చిన ఉద్యోగం వెళ్లిపోయిందని బాధతో ఈ రాష్ట్రంలో నిరుద్యోగులు ఆత్మ హత్యలు వైపు వెళ్తా ఉన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల కష్టాలు తీర్చి 6400 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీను మరిచిపోయి విద్యార్థుల ఇబ్బందులు గుర్తించుకోకుండా అధికారంలోకి వచ్చిన ఏడాది పాలన బాగా జరిగిందంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు ఆలోచించడం లేదని మండిపడ్డారు. అదేవిధంగా ఎన్నికలలో ప్రధాన హామీగా ఉన్న పీజీ విద్యార్థులకు ఇచ్చిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77వ పేద మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక దూరమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఈ సమస్యపైన జులై 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు తదనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమీకరించి చలో సీఎం కార్యాలయం పిలుపునిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శిలు హరికృష్ణ, మోహన్, నగర్ నాయకులు వినయ్, వేణు, పవన్, వరప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా మంజూరైన పిజి కోర్సుల అనుమతులపై

సిబిఐ విచారణ చేయాలి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా రేణిగుంట దగ్గర ఉన్న బాలాజీ మెడికల్ కాలేజీ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో పిజి కోర్సులకు వచ్చిన అనుమతులపై సిబిఐ విచారణ చేపట్టాలని ఏఐఎస్ఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. దేశ వ్యాప్తంగా మెడికల్ కళాశాలలు , ఆస్పత్రులు యాజమాన్యాలు నేషనల్ మెడికల్ కౌన్సిల్ అధికారులతో కుమ్మక్కై విచ్చలవిడిగా ముడుపులు తీసుకుని అనుమతులను ఇవ్వడం దుర్మార్గమన్నారు. అటువంటి అధికారులపై సిబిఐ అధికారులు గత పది రోజులు నుండి విచారణ చేయడంతో తీగ లాగితే డొంక కదిలినట్లు తెలుగు రాష్ట్రాల్లో సరిపడా స్టాఫ్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోయినా అనుమతులు మంజూరు చేశామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. గత సంవత్సరం తిరుపతి రేణిగుంట లో ఉన్న బాలాజీ మెడికల్ కళాశాల అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్ నందు మెడికల్ విద్యార్థులు పీజీ కోర్సులలో విద్యను అభ్యసించడానికి అనుమతులు కావాలని ఎన్ఎంసీను కోరితే ఆగమేఘాల మీద వారికి అనుమతి మంజూరు అయిందన్నారు. బాలాజీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ నందు సరైన సదుపాయాలు లేవని, తరగతులను బోధించడానికి క్వాలిఫైడ్ ప్రొఫెసర్ లను నియమించకుండా కి తప్పుడు సమాచారాన్ని ఇచ్చి అనుమతులు పొందారని, తక్షణమే బాలాజీ మెడికల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్నకు పిజి కోర్సులు అనుమతులపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అధికారులను ముడుపులు ఇచ్చిన వారిని ఆసు పత్రి యజమానాన్ని సిబిఐ అరెస్టు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాజకీయ ఒత్తిళ్లు లేకున్నా వారందరిని అరెస్టు చేసి విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయ న్నారు. బాలాజీ మెడికల్ కళాశాలలో జరిగిన అవకతవకులపై గతంలో (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) కి ఫిర్యాదు చేశామని కానీ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవడం కుండా కాల యాపన చేస్తున్నారని, చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి సన్నద్ధమవుతామని హెచ్చరించారు.

రేపు జరిగే సిపిఐ నారాయణ బహిరంగ సభను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర - తిరుపతి : భారత కమ్యూనిస్టు పార్టీ శతవసంతాల వేడుకల్లో భాగంగా ప్రగతి నగర్ కొత్త రోడ్డులో ఆదివారం ఉదయం జరుగుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుపతి మూడో డివిజన్లోనే ప్రగతి నగర్ కాలనీలో బహిరంగ సభ ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ 1925న స్థాపించి 2025 డిసెంబర్ 26 నాటికి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని పార్టీ శాఖలలో 100 సంవత్సరాల సిపిఐ ఘన చరిత్రను వివరిస్తూ మహాసభలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగానే లెనిన్ నగర్ ప్రగతి నగర్ ఏబీ బర్ధన్ కాలనీ దేముడు కాలనీ లలో ఆదివారం ఉదయం పది గంటలకు శాఖా మహాసభల సందర్భంగా ప్రగతి నగర్ ఆనుకొని ఉన్న కొత్త రోడ్డులో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు తిరుపతి నగరం విస్తరణలో ప్రధాన భూమిక పోషించి వేలాది మంది కష్టజీవులను సిపిఐ అక్కున చేర్చుకుని నిరుపేదలందరికీ నివాస స్థలాలు ఎర్రజెండా నాయకత్వంలో ఇప్పించి వారి సొంత నివాసాలకు పోరాటం చేసిన పార్టీ సిపిఐ అన్నారు తిరుపతి నగర విస్తరణలో సిపిఐ ప్రధానంగా కృషి చేసిందన్నారు సొంత ఇల్లు లేక బాడిగిళ్ళలో బాడుగలు కట్టుకోలేక బాధలు పడుతున్న పేదలకు అండగా సిపిఐ ఉంటుందని ఆ దిశగానే జిల్లా వ్యాప్తంగా కూడా శాఖ మహాసభలు నిర్వహిస్తున్న తరుణంలో ఆదివారం జరిగే సిపిఐ నాలుగు శాఖ మహాసభల బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి .హరినాద్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి మురళి ఇతర నాయకులందరూ ఈ మహాసభలో పాల్గొంటున్నారు. కావున ఈ బహిరంగ సభ జయప్రదం కోసం లెనిన్ నగర్ ప్రగతి నగర్ ఎ.బి బర్ధన్ కాలనీ దేముడు కాలనీ , గరుడాద్రి నగర్, పార్వతీపురం ఫారెస్ట్ కాలనీ ప్రజలందరూ పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

అల్లూరి జీవితం స్ఫూర్తిదాయకం : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిదా యక జీవితం, అందరికి ఆదర్శమని, వారి త్యాగాలను మరువకుండా తప్పక స్మరించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి మహోత్సవం సందర్భంగా డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో కలసి జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి పూల మాలలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు జీవితం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు. 1897 జూలై 4న సూర్యనారాయణమ్మ, వెంకటరామరాజు దంపతులకు జన్మించారని, అల్లూరి సీతా రామరాజుకు చిన్ననాటి నుంచే దైవభక్తి, దానగుణం, నాయకత్వ లక్షణాలతో విలక్షణమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నారన్నారు. నిత్యం ధ్యానం, పూజలతో జీవనశైలి కొనసాగించిన ఆయన, స్వాతంత్ర్య సమర యోధుడిగా అవతరించారని తెలిపారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి అన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని తెలిపారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే బ్రిటీస్ సామ్రాజ్యాన్ని ఢీకొని వీర మరణం పొందిన మన్యం వీరుడని కొనియాడారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయిందని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివ శంకర్ నాయక్, సుధారాణి, రోజ్ మాండ్, జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ

విశాలాంధ్ర-సత్యవేడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ డాక్టర్ గెడ్డం శేఖర్ బాబు శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ఉన్నతాధికారులతో చర్చల అనంతరం ఆయన స్థానిక మొండెలెజ్,లావాజా, బ్లెండ్‌హబ్,టాటా ఫుడ్స్ తదితర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను సందర్శించి, ఆయా సంస్థల ప్రతినిధులతో సంభాషించారు.

అమ్మవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి అరవింద్ కుమార్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ ఏఈఓ దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, సూపరింటెండెంట్ రమేష్, తిరుచానూరు ఎస్సై సాయినాథ్ చౌదరి, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారికి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఇంజనీరింగ్‌లో సాఫ్ట్ స్కిల్స్ కీలకం

- ది అపోలో యూనివర్శిటీ వీసీ డాక్టర్ హెచ్.వినోద్ భట్

విశాలాంధ్ర - చిత్తూరు : విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవ సంబంధ నైపుణ్యాలు కూడా మెరుగుపరచుకోవాలని అపోలో యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్.వినోద్ భట్ అన్నారు. చిత్తూరులోని ది అపోలో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లో ఇంజనీరింగ్ విజయం కోసం... మృదువైన నైపుణ్యాలే కీలకం అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ హాజరై, నేటి యాంత్రిక యుగంలో సాఫ్ట్ స్కిల్స్ ప్రాధాన్యతను వివరించారు. ఇంజనీరింగ్ అంటే కేవలం కోడ్‌లు, సర్క్యూట్లు, యంత్రాలే కాదు సంబంధాలు, సంభాషణలు, సహకారమూ అంతే ముఖ్యమని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సాఫ్ట్ స్కిల్స్ పెంచుకోగలిగినవారే అత్యున్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు. రిసోర్స్ పర్సన్‌గా పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ ఎస్.వి. రమేష్ కుమార్ పాల్గొని, తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యారంగంలో మానవీయ విలువల ప్రాధాన్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాజెక్ట్ ప్రెజెంటేషన్ వంటి అంశాలపై స్పష్టమైన దృక్కోణాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ డి. జగదీశన్, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. ఫిరోజ్ బేగం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.